PRGI No : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

చీఫ్ ఎడిటర్ : పస్తం సైదులు, సంపుటి : 03 సంచిక - 339 పేజీలు - 08 సోమవారం 02 నవంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నిన్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## దీపావళికి ముందే ధరల బాదుడు

- వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై మరో రూ.10 పెంపు




## నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

● దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ● వర్షపాతం లోటు తప్పదంటున్న భారత వాతావరణ శాఖ




## దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

మురసు తుఫానును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది రాక



తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 01: మురసు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాలకు సిబ్బంది, యంత్రాలు, సామగ్రిని ముందుగానే తరలించాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్న 48 గంటల్లోనే మిగతా2లో...

## ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

రాంలీలా మైదానంలో ఓట్ బచావోదేశ్ బచావో సభ

తెలుగు రాష్ట్రాల నుంచి 8 వేల మంది హాజరు







## ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

92 పట్టణ స్థానిక సంస్థల్లో ఓటింగ్ పూర్తి

తుది పోలింగ్ శాతం సోమవారం ప్రకటిస్తామన్న ఎన్నికల సంఘం

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు.. 10,262 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న ఓటర్లు

## మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

● దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర ● 'రాంలీలా' వేదిక సందేశాన్ని గ్రామాలకు తీసుకెళ్లండి: సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 01: నరేంద్ర మోడీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతోందని, ఈ పోరాటంలో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను వానర సైన్యంగా అభివర్ణించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో' నినాదంతో బీజేపీ నేతలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి మోడీ రెండుసార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలని భావించారని విమర్శించారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'ఓట్ బచావోదేశ్ బచావో' ర్యాలీ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు నాంది అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మిగతా2లో...

## పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

● ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు ● బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా? మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్




## రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయకపోవడంతోనే రాష్ట్రంలో కరవు పరిస్థితులు

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ



తొలి అక్షరం/ఆదిలాబాద్, నవంబర్ 01: రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేని పాలన ఫలితమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటకు నష్టం వాటిల్లిందని, 750 టీఎంసీల నీటిని వృథాగా మిగతా2లో...




## ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

# ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 01:** ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' భారీ బహిరంగ సభతో ఢిల్లీ జనసంద్రమైంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, నిరసనకారులతో రాంలీలా మైదానం, కన్నాట్ ప్లేస్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం మింటో రోడ్ జంక్షన్ నుంచి సభా ప్రాంగణం వరకు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో', 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' నినాదాలతో మద్దతుదారులు హోరెత్తించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితర నేతలు ఓపెన్ టాప్ వాహనాల్లో ర్యాలీకి చేరుకున్నారు. ప్రియాంకాగాంధీ, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, సంజయ్ రౌత్, సుప్రియా సూలే తదితరులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాల మద్దతుదారులు సంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. **తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలింపు** సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 8 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ భవన్‌లు కిటకిటలాడాయి. తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సమయంలో సీపీఐ నేత డి. రాజా అస్వస్థతకు గురికాగా, రాహుల్‌గాంధీ తన కాన్వాయ్‌ను నిలిపి ఆయనను ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భారీ సభ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సుమారు 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 01:** ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల మంది ఓటర్ల కోసం 11,378 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ 55వ డివిజన్‌లో సాంకేతిక కారణాలతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావడంతో రాత్రి 7.30 గంటల వరకు ఓటింగ్‌కు అనుమతించారు. **చెదురుమదురు ఘటనలు.. 275 కేసులు** కడప, కర్నూలు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.**3న ఓట్ల లెక్కింపు** ఈ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన 10,262 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ పెట్టెల్లో భద్రంగా ఉంది. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

### ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు

### బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా?

### మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్



**తొలి అక్షరం/పులివెందుల, నవంబర్ 01:**పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పలు పోలింగ్ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఏజెంట్లను కేంద్రాల్లోకి అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వచ్చిన వారిని ఇప్పటికే ఓటు వేశారంటూ వెనక్కి పంపుతున్నారని తెలిపారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి చేశారని, కౌన్సిలర్ అభ్యర్థులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగినట్లు ఆరోపించారు.ఈ ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జగన్ తెలిపారు. సుమారు 70 మంది ఏజెంట్లతో కలిసి మున్సిపల్ రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందులతో పాటు కడప, జమ్మలమడుగు, మదనపల్లె, తాడిపత్రి, చీమకుర్తి మున్సిపాలిటీల్లోనూ దౌర్జన్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

# మురసు తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణకు భారీ వర్ష సూచన!

### ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

### హైదరాబాద్‌లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 01:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే అక్టోబర్ 28న 'అర్నబ్' తుఫాన్ తీరం దాటగా, వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడనుంది. సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.**ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్** మురసు తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**మంగళవారం అత్యంత భారీ వర్షాలు**మురసు తుఫాన్ నెల్లూరునర్సాపూర్ మధ్య దక్షిణ కోస్తాంధ్ర తీరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయంలోపు దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. **హైదరాబాద్‌లోనూ వర్షాలు**రాజధాని హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగవచ్చని వెల్లడించింది. ప్రజలు వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# దీపావళికి ముందే ధరల బాదుడు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 01:**దీపావళి పండుగకు ముందే వాణిజ్య గ్యాస్ ధరలు పెరిగాయి. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.10 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. నవంబర్ 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.2,820కు, హైదరాబాద్‌లో రూ.3,065కు చేరింది. వరుసగా మూడు నెలలుగా ధరలు పెరుగుతుండటంతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడనుంది. గృహావసరాల వంటగ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.

# నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 01:**దేశంలో నవంబర్ నెలలోనూ ఎండల తీవ్రత కొనసాగనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో చలి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలు ప్రాంతాల్లో అధికంగా ఉండనున్నాయని తెలిపింది. అక్టోబర్ 31న విడుదల చేసిన నెలవారీ వాతావరణ అంచనాల ప్రకారం హిమాలయ పర్వత ప్రాంతాల దిగువన ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మరోవైపు నవంబర్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. దీర్ఘకాల సగటు వర్షపాతంలో కేవలం 77 శాతం మాత్రమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దక్షిణ భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉండనుందని, సాధారణంగా 118.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే ప్రాంతంలో ఈసారి 77 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలమైన ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతున్నాయని, నవంబర్, డిసెంబర్ నెలల్లోనూ ఇవి కొనసాగవచ్చని తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు నుంచి అదనపు సిబ్బంది, పరికరాలను తెప్పించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది వచ్చినట్లు మంత్రి తెలిపారు. తమిళనాడు కూడా సహకరించేందుకు అంగీకరించిందన్నారు.తుఫాను సహాయక చర్యల కోసం తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది, యంత్రాలు పంపాలని కోరారు. సోమవారం నుంచి ప్రతి నాలుగు నుంచి ఆరు గంటలకు తుఫాను పరిస్థితులపై బులెటిన్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

# మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటు చోరీ వ్యవహారంలో ప్రధాని మోడీ పాత్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఓటర్ల జాబితాలో అక్రమాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సముద్రంలోకి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. మరోవైపు యూరియా కొరత, విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. సాగునీరు, పెట్టుబడి సాయం, ఎరువులు సకాలంలో అందక రైతులు నష్టాల పాలవుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సభకు ముందు కేటీఆర్ నేరడిగొండ, తలమడుగు మండలాల్లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యలు, పంట నష్టాలకు పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ రైతు గర్జన సభలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

### ● ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ


**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 01:**జనగణనలో ఓబీసీల కులగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని, ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతో వారికి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల తరహాలో ఓబీసీల జనాభాను కూడా ప్రత్యేకంగా లెక్కించాలని సూచించారు. అలాగే ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంప్రదాయాలను గుర్తించి వారి మత నమోదుకు జనగణనలో ప్రత్యేక కాలమ్ కల్పించాలని కోరారు. ఈ రెండు అంశాలపై వేర్వేరు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కవిత తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## చౌటుప్పల్ జోగిని హత్య కేసులో
# ఇద్దరు నిందితుల అరెస్ట్

**• జీపీఎస్ ఆధారంగా బోధన్‌లో పట్టుకున్న పోలీసులు..**

**70 తులాల బంగారం, నగదు దోపిడీ**



**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మార్కండేయ కాలనీలో జరిగిన జోగిని సుధాకర్ స్వామి (48) దారుణ హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు బోధన్‌లో అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కళ్లలో పెప్పర్ స్ప్రే చల్లి, కాళ్లు చేతులు కట్టేసి హత్య చేసిన అనంతరం ఇంట్లోని సుమారు 70 తులాల బంగారం, నగదును దోచుకెళ్లినట్లు సమాచారం.హత్య అనంతరం మృతుడికి చెందిన స్కార్పియో వాహనంలో నిందితులు పరారయ్యారు. వాహనంలోని జీపీఎస్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజామాబాద్ జిల్లా బోధన్ పరిధిలో ఇద్దరిని పట్టుకున్నారు. నిందితులు అస్సాంకు చెందినవారిగా, గతంలో మృతుడి వద్ద శిష్యులుగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. హత్యకు గల కారణాలు, దోపిడీ సొత్తు వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## 100 పడకల ఆసుపత్రి
# నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**- నవంబర్ 2న ఇఎల్‌వీ భాస్కర్ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్**



**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 2న ఛలో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇఎల్‌వీ భాస్కర్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు చౌటుప్పల్‌లోని ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయం నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి, పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరనున్నారు. ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఎల్‌నినో ప్రభావంపై
# ముందస్తు కార్యాచరణ

**- రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమీక్ష**



**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** ఎల్‌నినో ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు నవంబర్ 2న సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి రెండు జిల్లాల కలెక్టర్లు, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరుకానున్నారు. తాగునీటి సమస్యలు, వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు, శాఖల మధ్య సమన్వయంపై చర్చించి ముందస్తు కార్యాచరణ రూపొందించనున్నారు. నియోజకవర్గంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే సూచించారు.

## 14 నెలలైనా పరిష్కారం కాని
# చిన్న కొండూరు సమస్యలు

**- పరిష్కరించకుంటే ప్రజా ఉద్యమం చేపడతాం: చింతల సుదర్శన్**



**తొలి అక్షరం/చౌటుప్పల్. నవంబర్ 1:** చిన్న కొండూరు గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి 14 నెలలు గడుస్తున్నా నేటికీ పరిష్కారం కాలేదని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు చింతల సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. 2025 సెప్టెంబర్ 21న మునుగోడు ఎమ్మెల్యే చిన్న కొండూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గ్రామంలోని శిథిలావస్థకు చేరిన పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రానికి నూతన భవనాలు నిర్మించాలని, హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న భోజనశాలను పూర్తి చేయాలని కోరారు. చిన్న కొండూరుతూర్పుగూడెం రహదారితో పాటు ఇతర రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలని, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బొమ్మలకుంట చుట్టూ కంచె నిర్మించడంతో పాటు అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని, గ్రామ పర్యటనకు వచ్చే ప్రజాప్రతినిధులను సమస్యలపై నిలదీస్తామని చింతల సుదర్శన్ హెచ్చరించారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్ సమస్యను
# తక్షణమే పరిష్కరించాలి

**ఫ్లైఓవర్ పనులతో ప్రజల అవస్థలు..**

**ప్రత్యామ్నాయ రహదారులు ఏర్పాటు చేయాలి**

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**





**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులతో తలెత్తిన ట్రాఫిక్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. నిర్మాణ పనుల కారణంగా గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తంగడపల్లి వద్ద యూటర్న్ తీసుకోవాల్సిన వాహనదారులు లింగోజిగూడెం వరకు వెళ్లి తిరిగి రావాల్సి వస్తోందని, దీంతో అదనపు ప్రయాణ భారం పడుతోందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ రహదారులు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యను పరిష్కరించకుండా చలాన్ల పేరుతో వాహనదారులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వీడకపోతే ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినుల
# దుస్థితిపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**• అన్నంలో పురుగులు.. తాగు, స్నానపు నీటికి ఇబ్బందులు • బెంచీలపైనే విద్యార్థినుల నిద్ర..**

**మూడేళ్లుగా పూర్తికాని అదనపు గదులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** చౌటుప్పల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో మాట్లాడగా, భోజనంలో పురుగులు వస్తున్నాయని, స్నానానికి సరిపడా నీరు లేదని, తాగునీటికీ ఇబ్బందులు పడుతున్నామని వారు వివరించారు.సరిపడా గదులు లేక విద్యార్థినులు రాత్రివేళ తరగతి గదుల్లోని బెంచీలపైనే నిద్రిస్తున్నారని తెలుసుకుని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై వార్డెన్‌ను నిలదీసి, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, కనీస వసతులు కల్పించాలని సూచించారు.మరోవైపు విద్యార్థినుల కోసం చేపట్టిన అదనపు గదుల నిర్మాణం మూడేళ్లుగా పూర్తికాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ప్రచారానికి కాకుండా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి విమర్శించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే స్పందించాలని ప్రభాకర్‌రెడ్డి కోరారు.

## ఇక రైతుబంధు లేనట్లేనా?

**ఎల్‌నినో పేరుతో రైతులను ఆందోళనకు గురిచేస్తున్న రేవంత్ సర్కారు**

**రైతుబంధు నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వాలి: బీఆర్ఎస్ నేత ఢిల్లీ మాధవరెడ్డి**



**తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 1:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని నిలిపివేసేందుకు ప్రయత్నిస్తోందనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, చౌటుప్పల్ మండలానికి చెందిన ఢిల్లీ మాధవరెడ్డి విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం పేరుతో సాగు చేయవద్దంటూ ప్రభుత్వం ప్రకటనలు చేయడం, వచ్చే ఏడాది సాగునీరు, విద్యుత్ సరఫరాపై స్పష్టత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు.రైతులకు పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతుబంధు నిధుల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. సాగు చేయకపోతే రైతుబంధు ఇవ్వాల్సిన అవసరం లేదనే ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోందా? అని ప్రశ్నించారు. రైతులు సాగు చేస్తే ప్రభుత్వానికి సంబంధం లేదంటూ స్వీయ ధ్రువీకరణ తీసుకోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.ఎన్నికలు వచ్చినప్పుడే రైతుబంధు నిధులు విడుదల చేస్తూ, మిగతా సమయాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రైతుబీమా పథకంపై రైతుల్లో ఆందోళనలు ఉన్నాయని పేర్కొన్నారు.రైతుబంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, రైతులకు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## చదువుకున్న బడికి అండగా పూర్వ విద్యార్థులు

**విద్యార్థుల కొరతతో పాఠశాల మూతపడకుండా స్వచ్ఛందంగా ముందడుగు**

**పులిగిల్ల జడ్పీహెచ్ఎస్‌ను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ**



**తొలి అక్షరం/వలిగొండ: నవంబర్ 1:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను కాపాడుకునేందుకు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. సుమారు 40 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల విద్యార్థుల కొరతతో మూతపడే పరిస్థితి రావడంతో పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమావేశమయ్యారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన బడిని కొనసాగించడంతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలోని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కమిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం అందరి బాధ్యతని, యువత దేవాలయాలతో పాటు బడుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు పైళ్ల అమృతమ్మ, దొడ్డి భిక్షపతి, వాకిటి వెంకట్‌రెడ్డి, పైళ్ల గణపతిరెడ్డి, చిట్టెడి మల్లారెడ్డి, వడ్డెమాను సురేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**- గ్రాడ్యుయేట్లు నవంబర్ 6లోగా ఓటు నమోదు చేసుకోవాలి: తహసీల్దార్ వేముల రాజకుమార్**



తొలి అక్షరం/నెక్కొండ: నవంబర్ 1: వరంగల్ జిల్లా నెక్కొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వేముల రాజకుమార్ తెలిపారు. 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నవంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకుని, సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా గ్రాడ్యుయేట్లకు అవసరమైన సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులు గడువులోగా తమ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదాలు



తొలి అక్షరం/నెక్కొండ: నవంబర్ 1: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి కరుణాకర్ స్వర్గీయ సరిత (మంజుల) దంపతుల కుమార్తె నవ్య, రాకేష్ గౌడ్ వివాహ రిసెప్షన్ వేడుకకు పలువురు పాత్రికేయులు, ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొలి అక్షరం నెక్కొండ మండల రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్, ప్రజాగొంతుక రిపోర్టర్ పబ్బతి సుధాకర్, ఆడపు శ్రీనివాస్, నల్లపు అశోక్‌కుమార్, గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ రాజు గౌడ్, చింతల వీరస్వామి, గంగపురి రవి, ఆత్మకూరు శ్రీనివాస్ (మాజీ ఉపసర్పంచ్) తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రామన్నపేటలో ఘనంగా నకిరేకంటి మొగులయ్య జన్మదిన వేడుకలు



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 1: రామన్నపేట బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ బీజేపీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య జన్మదిన వేడుకలను రామన్నపేట సుభాష్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, బీజేపీ పార్టీలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని కార్యకర్తలందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, నకిరేకల్ టౌన్ అధ్యక్షులు గర్రె మురళి, చిట్యాల టౌన్ అధ్యక్షులు గుండాల నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య, జనరల్ సెక్రటరీలు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, సీనియర్ నాయకులు మన్యం పద్మా రెడ్డి, జల్ల లక్ష్మీనారాయణ, శనగొండ భిక్షమాచారి, మండల కార్యదర్శి గన్నెబోయిన మధు, వీరమల్ల సత్యనారాయణ, యువ మోర్చా అధ్యక్షుడు బాత్క నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మచ్చ మహేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాపోలు రమేష్, అంశాల అనిల్, మద్దెలపూరి ఐలయ్య, బద్దుల మల్లేష్, తిరుపాల మల్లేష్, ఐలాపురం అశోక్, ముగ్గు నరసింహ, చల్ల కార్తీక్ రెడ్డి, సిలువేరు తిరుమలేష్, వెంకన్న, కిట్టు, బండమీది సుధాకర్, రవి, సైదులు తదితరులు, రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి నిరసనగా ఢిల్లీకి కాంగ్రెస్ నేతల పయనం

**- రాంలీలా మైదానంలో నిరసన కార్యక్రమానికి నర్సంపేట కాంగ్రెస్ నాయకులు**





తొలి అక్షరం/నెక్కొండ: నవంబర్ 1: ఓటు చోరీకి నిరసనగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్ సూచనలతో నాయకులు ఢిల్లీకి పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, మండల అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, కుసుమ చెన్నకేశవులు, బండి శివకుమార్, ఐదునూరి సాయికృష్ణ, రావుల మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, సర్పంచులు లావుడ్యా సామ్య నాయక్, భూక్యా రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి లక్ష సంతకాల ఉద్యమం

**● సాగునీటి ప్రాజెక్టుల సాధనకు జేఏసీ కార్యాచరణ**





తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 01: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన లక్ష సంతకాల మహోద్యమం షాద్‌నగర్‌లో జోరుగా కొనసాగుతోంది. పండుగ సాయన్న స్ఫూర్తితో పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం షాద్‌నగర్ బస్టాండ్ ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. షాద్‌నగర్ జేఏసీ కన్వీనర్ టీజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభించింది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే ఉమ్మడి జిల్లాలోని రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొంటూ పలువురు స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. పెండింగ్ పనులను ప్రభుత్వం వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భాగస్వామ్యంతో లక్ష సంతకాల లక్ష్యాన్ని చేరుకుంటామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కో-ఆర్డినేటర్ రవీంద్రనాథ్, కో-కన్వీనర్ అర్జునప్ప, కార్యనిర్వాహక సభ్యులు ఆకాష్ నాయక్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ హాస్టల్‌లో ఎల్ఎల్బీ విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్య



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్01: కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ హాస్టల్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎల్ఎల్బీ రెండో సంవత్సరం చదువుతున్న చంద్రకళ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన చంద్రకళ మృతితో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**చించోడ్ గ్రామంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు**





తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్01: ఫరూఖ్ నగర్ మండలం చించోడ్ గ్రామం, పటేల్ కుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు గౌస్ ఖాన్, లచ్చు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సాగిన ప్రజా సంక్షేమ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే రాష్ట్రంలో పరిస్థితులు మరోలా ఉండేవని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని, దీంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరూ ఐక్యంగా పనిచేసి షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. **బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు** లచ్చు నాయక్, శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ కుమార్, నవీన్, గణేష్, రాజేష్, బసు, పి.టి. ప్రకాష్, సోను ప్రకాష్, లడ్డు, సోను, అశోక్, చింటూ, చందర్ నాయక్, మెగ్యా నాయక్, ప్రతాప్ నాయక్, సురేష్, గణేష్ తొల్యా, ప్రసాద్, కిషన్ నాయక్, నాగ చైతన్య, దశరథ్ నాయక్, ధర్మ నాయక్, షక్రు నాయక్, శంకర్ నాయక్, వంశీ, నర్సింహ నాయక్, రేక్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను చున్నుమియా నాయక్, బద్రి, వినోద్ నాయక్, శ్రీను జేసీబీ నాయక్, తరుణ్, సోని నాయక్, నరేష్ నాయక్, రెడ్డి నాయక్, రమేష్ నాయక్, గౌస్ ఖాన్, నవాబ్, ఖదీర్ భాయ్, సిరాజ్, అలీ, ఘనీ మియా, షోయబ్, అను ఎండీ, మోసిన్ ఎండీ, టి. రాజు, అరుణ్, సాయికుమార్, నరసింహ, కిరణ్, ప్రవీణ్, ప్రకాష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం,మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, మచ్చేందర్,స్థానిక మాజీ సర్పంచ్ దామోదర్ తోపాటు బాలరాజ్ పి,లోకేష్, మహమ్మద్,అన్వర్, మహబూబ్,రమేష్,రాజేష్, సిద్దయ్య, అమీర్,జి.శివ,గణేష్, ప్రతాప్,నరేష్,శ్రీను,వినోద్, నర్సింహులు,సద్దాం, ప్రవీణ్, శ్రీను బద్రు,కె.పండు,జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా రషియా బేగం

**- తెలంగాణ రక్షణ సేనలో కీలక బాధ్యతలు.. కవితక్కకు కృతజ్ఞతలు**



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్01: షాద్‌నగర్‌కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ జమీల్ పోస్టుమాన్ కుమార్తె రషియా బేగం తెలంగాణ రక్షణ సేన (తెరాస) రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రషియా బేగం హర్షం వ్యక్తం చేస్తూ కవితక్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. విద్యారంగంలో పనిచేస్తున్న తనకు విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమనే నమ్మకం ఉందన్నారు. ముస్లిం మైనారిటీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, యువత అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. విద్య, ఉపాధి, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు, యువతకు అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని రషియా బేగం వెల్లడించారు.

# గ్రామ ప్రజల సౌకర్యార్థం బోర్ మోటార్ అందజేత

**•దేవునిపల్లిలో బోర్ మోటార్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



తొలి అక్షరం/షాద్‌నగర్: నవంబర్ 1: ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ బోర్ మోటార్ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ గ్రామంలో బోర్ మోటార్ను ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి సహాయం చేసిన రవీందర్ యాదవ్ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచ్ రవి గౌడ్, నాయకులు నగరం శ్రీనివాస్, యాదయ్య, కుమార్, గోవిందు, నర్సింలు, రామకృష్ణ, చెన్న రాములు, మల్లయ్య, పెంటయ్య, మహేష్, రమేష్, శ్రీనివాస్, శివ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా 120 రోజుల పోరు

**- జీవో 641 రద్దయ్యే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం**






తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్01: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం 120 రోజులకు చేరింది. జీవో 641 ద్వారా 86 ఎకరాల ప్రభుత్వ భూమిని జీహెచ్ఎంసీకి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్థులు జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ధర్నా, హైదరాబాద్‌లో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం, జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు, కమిషన్ సభ్యుల గ్రామ పర్యటన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామంలో 29 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రొఫెసర్ హరగోపాల్, విమలక్క తదితరులు ఉద్యమానికి మద్దతు తెలిపారు. డంపింగ్ యార్డుతో పర్యావరణం, వ్యవసాయం, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి జీవో 641ను రద్దు చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓట్‌చోరీపై రాంలీలా మైదాన్‌లో పోరాటం

**- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి.. ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 01: దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లు తొలగించారని, ముఖ్యంగా పేదలు, సామాన్యుల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మరో 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైళ్లు అందుబాటులో లేకపోయినా ప్రజలు ఢిల్లీకి చేరుకోవడం ఓటు హక్కుపై వారికున్న చైతన్యానికి నిదర్శనమని సీఎం అన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు.

# శక్తి స్థల్‌లో ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి: ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూ డిల్లీ శక్తి స్థల్ లో ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డినివాళులర్పించారు.భారత మాజీ ప్రధాని,భారతరత్న,దివంగత ఇందిరా గాంధీ గారి వర్ధంతి (అక్టోబర్ 31) సందర్భంగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి న్యూఢిల్లీలో గల శక్తి స్థల్ (సమాధి) ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి,సమాధి పై పసుపు పూల వర్షం కురిపించి,దేశ సమైక్యత కోసం ప్రార్థించారు.1982 సంవత్సరంలో న్యూఢిల్లీలో తాను యువ కాంగ్రెస్ కార్యకర్తగా ఉండగా ఇందిరా గాంధీని కలిసిన చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ..."ఇందిరా గాంధీ దేశ సమైక్యత కోసం తన ప్రాణాన్ని బలిదానం చేసిన ఉక్కు మహిళ. అని ఆమె హరిత విప్లవం,బ్యాంక్ జాతీయకరణ,గరీబీ హఠావో,1971 బంగ్లాదేశ్ విజయం, పోఖ్రాన్ అణు పరీక్షతో భారత్ ని ప్రపంచ పటంలో అగ్ర స్థానంలో నిలబెట్టారు.కోట్ల మంది భారతీయుల హృదయాల్లో ఆమె చిరంజీవిగా నిలిచి ఉంటారు.ఆమె 1982లో నాకు ఇచ్చిన స్ఫూర్తితోనే ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం,పేద ప్రజల కోసం పని చేస్తున్నాను" అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆమె ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తారని ప్రతిజ్ఞ చేశారు.

# దాసు సురేష్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

**మగ్గం నుంచి మండలికి పంపండి.. ఓరుగల్లు వేదికగా మేధావులు, ఉద్యమకారుల ఏకగ్రీవ తీర్మానం**



తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి: బీసీ, పద్మశాలి హక్కుల సాధనతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.హనుమకొండలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు.చేనేత రంగ పరిరక్షణ, పద్మశాలి సామాజిక వర్గ అభ్యున్నతి, బీసీ సంఘాల ఐక్యత, అణగారిన వర్గాల హక్కుల కోసం దాసు సురేష్ చేస్తున్న కృషికి ఎమ్మెల్సీ అవకాశం తగిన గుర్తింపుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రికి అందజేసి ఆయనకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకులు దారం జనార్ధన్, దొంత ఆనందం, ప్రొఫెసర్ వీరస్వామి, ప్రొఫెసర్ చందా మల్లయ్య, వైద్యం రాజగోపాల్, డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఎరుకొండ హైమావతి, మేరుగు బాబు యాదవ్, చాపర్తి కుమార్ గాడ్డే, కొండా శ్రీశైలం, పాక శ్రీనివాస్ యాదవ్, జితేందర్ యాదవ్, వివిధ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ఉద్యోగులు, న్యాయవాదులు, మహిళా, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూరపాటి ఆసుపత్రిలో అధునాతన ల్యాప్రోస్కోపీ హెర్నియా విభాగం ప్రారంభం

**పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యం**



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: హన్మకొండలోని కూరపాటి హాస్పిటల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన ల్యాప్రోస్కోపీ హెర్నియా విభాగాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ ఏడబ్ల్యూఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ప్రదీప్ షిండే ముఖ్య అతిథిగా హాజరై విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో అత్యాధునిక ల్యాప్రోస్కోపీ హెర్నియా వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే సంస్థలకు ఏడబ్ల్యూఆర్ఎస్ తరఫున సహకారం ఉంటుందని తెలిపారు.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ కూరపాటి మాట్లాడుతూ, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి ప్రజలందరికీ అధునాతన శస్త్రచికిత్స సేవలు అందించడమే ఈ విభాగం లక్ష్యమన్నారు. యువ సర్జన్లకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు, భవిష్యత్తులో ఈ విభాగాన్ని ప్రాంతీయ అత్యుత్తమ వైద్య కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఏడబ్ల్యూఆ ర్ఎస్ ప్రతినిధులు డాక్టర్ సోమ్యా ఖుల్లార్, డాక్టర్ నితిన్, డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ శారద, డాక్టర్ సుధాకర్ కల్పగిరి, డాక్టర్ రాధిక కూరపాటి, డాక్టర్ శ్రవణ్‌కుమార్ తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బైలాపై కాలయాపన చేస్తే సహించేది లేదు!

**గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి**





తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (హెచ్-143) డిమాండ్ చేసింది. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన సంఘం కీలక సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు.ప్రెస్‌క్లబ్ కమిటీ పదవీకాలం ముగిసి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంపై సమావేశం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల నిర్వహణకు వెంటనే సలహా సంఘాన్ని ప్రకటించాలని, రెండు జిల్లాల సంఘ నాయకులతో ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.నిబంధనల పేరుతో కాలయాపన చేయడాన్ని అంగీకరించబోమని నాయకులు స్పష్టం చేశారు. పాత నిబంధనల ప్రకారం ఎన్నికైన కమిటీ వాటినే విస్మరించడం అనైతికమని పేర్కొన్నారు. నిబంధనల కమిటీలో నియమితులైన తమ సంఘ నాయకులు వైదొలగాలని నిర్ణయించినట్లు తెలిపారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని తీర్మానించారు. ప్రెస్‌క్లబ్ ఎన్నికల కోసం దశలవారీగా ఉద్యమాలు చేపట్టేందుకు సభ్యులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఆర్. లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ, పాత్రికేయుల విభాగం సమన్వయకర్త శంకేసి శంకర్‌రావు, రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్, కక్కెర్ల అనిల్‌కుమార్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, హనుమకొండ, వరంగల్ జిల్లాల నాయకులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడిని తిప్పికొడదాం!

### దేశంలో అశాంతి సృష్టించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది: బీజేపీ నాయకులు







**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 1:** అధికారం కోల్పోయిన నిరాశతో కాంగ్రెస్ దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ నాయకులు విమర్శించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆదివారం కరీంనగర్, మానకొండూరు, హుజూరాబాద్, చొప్పదండి నియోజకవర్గాల్లో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచక శక్తులను తరిమికొడదాం' అనే నినాదంతో మేధావులు, ప్రభావశీల వ్యక్తుల సదస్సులు నిర్వహించారు.జమ్మికుంటలో జరిగిన హుజూరాబాద్ నియోజకవర్గ సదస్సులో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని విమర్శించారు.మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాల సమావేశంలో మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి కన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే ఓటర్ల జాబితా సవరణ జరుగుతోందని తెలిపారు. బోగస్, రెండుసార్లు నమోదైన, మరణించిన వారి ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు అపోహలు వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించారు.కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర విభాగాల కన్వీనర్ సారంగుల అమర్‌నాథ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని మేధావులను కోరారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్‌రెడ్డి, గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఈనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, నరసింహారాజు, సంపత్‌రావు, రాపాక ప్రవీణ్, సుగుర్తి జగదీశ్వరాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 82 ఏళ్ల వృద్ధుడు మృతి

- అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఘటన..




**తొలి అక్షరం/గంగాధర, నవంబర్ 1 :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకంపల్లి గ్రామ శివారులోని పిట్టలపల్లి వై జంక్షన్ వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో 82 ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. వెంకంపల్లికి చెందిన సంకటి మల్లయ్య తన ద్విచక్ర వాహనంపై మధురానగర్ ఎక్స్‌రోడ్డు వైపు వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన మల్లయ్యను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పందిర్ల జగదీశ్వర్ శర్మగా గుర్తించారు. మృతుడి కుమార్తె కొమటిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాధర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ ర్యాలీ

### - ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ బచావోదేశ్ బచావో' నిరసనలో పాల్గొన్న ప్రణవ్‌బాబు







**తొలి అక్షరం/న్యూఢిల్లీ/హుజూరాబాద్, నవంబర్ 1 :** 'ఇండియా' కూటమి, రాహుల్‌గాంధీ పిలుపు మేరకు న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' నిరసన ర్యాలీలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు ర్యాలీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని, ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలిగిస్తోందని ఆరోపించారు. ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును, రాజ్యాంగాన్ని పరిరక్షి ంచేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్సేన్ ఉమ్మడి కరీంనగర్లో పర్యటన






**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 01:** ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నట్లు, ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 04న కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో, 05న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్స్ లో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ రిలీఫ్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావాలని, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

### గుజరాత్‌లో ఏక్తా దివాస్ పరేడ్‌లో పాల్గొన్న

# కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్






**తొలి అక్షరం/కమలాపూర్ నవంబర్ 1:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ గౌడ్ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఏక్తా దివాస్ పరేడ్ లో పాల్గొన్నారు.భారతదేశ తొలి ఉపప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా జిల్లా ఏక్తా నగర్ లో నిర్వహించిన జాతీయ ఏక్తా దివాస్ పరేడ్ లో హన్మకొండ జిల్లా కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పాల్గొన్నారు.గుజరాత్ రాష్ట్రంలోని కెవాడియా (ఏక్తానగర్) లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వానితులను ఆహ్వానించారు.హన్మకొండ జిల్లా నుంచి పబ్బు సతీష్ (సర్పంచ్, కమలాపూర్),కోడిమాల శ్రీనివాసరావు (పూర్వ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్), ఉత్తమరాజు వికాస్(సమాజ సేవకుడు), ఒంటెల నికితాంజలి (వ్యాపార రంగం), సాయికిరణ్ రాథోడ్(విద్యార్థి కేయూ)ఎంపికైన వీరంతా గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి నోడల్ ఆఫీసర్ ఆరెపల్లి సుమన్ ఆధ్వర్యంలో గుజరాత్ కు తరలివెళ్లి స్టాట్యూ ఆఫ్ యూనిటీ(సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం) సందర్శించి శుక్ర, శనివారం రెండు రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన వేడుకల్లో వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. వేడుకల అంతరం ఆదివారం వారు హనుమకొండ కు తిరుగు ప్రయాణం అయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ చహత్ భాజ్ పాయ్ కు, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత రెడ్డి కు, పలు శాఖల అధికారులకు,కేంద్ర ప్రభుత్వం, గుజరాత్ ప్రభుత్వంకు సర్పంచ్ పబ్బు సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు ఈ అరుదైన గౌరవం పొందే వేడుకల్లో ఆహ్వానితులు గా పాల్గొనడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం తో మా టీం సభ్యులకు దేశం,సమాజం పట్ల మా బాధ్యత మరింత పెరిగిందన్నారు.

# ఢిల్లీ రామ్ లీలా మైదానంలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' నిరసన ర్యాలీ


- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 1:** ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఈరోజు నిర్వహిస్తున్న 'ఓట్ బచావో.. దేశ్ బచావో' నిరసన ర్యాలీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఓటు హక్కును కాపాడుకుంటూ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ నిరసన ర్యాలీకి దేశవ్యాప్తంగా ప్రజల నుండి భారీ మద్దతు లభిస్తోంది.

# డిప్యూటీ ఈఈగా పదోన్నతి.. విశిష్ట సేవా పురస్కారం


- కడారి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం
- పడమటి లోకవరం గ్రామానికి గర్వకారణం



**తొలి అక్షరం/కల్లూరు, నవంబర్ 1 :** పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డిప్యూటీ ఈఈ)గా పదోన్నతి పొంది వైరాకు బదిలీపై వెళ్లిన పడమటి లోకవరం గ్రామానికి చెందిన కడారి వెంకటేశ్వర్లుకు గ్రామస్థులు ఘనంగా సన్మానం చేశారు. ఆయనకు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశిష్ట సేవా పురస్కారం 2026 లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆదివారం పడమటి లోకవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు, 9వ వార్డు మహిళా కౌన్సిలర్ కళ్యాణపు నవ్య దంపతుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే తన సొంత గ్రామమైన పడమటి లోకవరం అభివృద్ధికి వెంకటేశ్వర్లు ఎల్లప్పుడూ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన విశిష్ట సేవా పురస్కారం లభించడం గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ, ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కడారి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కోతుల నుంచి పంటను కాపాడుకునేందుకు పెట్టిన విద్యుత్ ఉచ్చు..

- రైతునే బలితీసుకుంది...! • కురవి మండలం నల్లెల్లలో విషాదం



**తొలి అక్షరం/కురవి నవంబర్ 01:** కోతుల బెడద నుంచి తన పంటను కాపాడుకుందామని రైతు వేసిన ఎత్తుగడే అతని ప్రాణాలను బలితీసుకున్న విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లెల్ల గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... నల్లెల్ల గ్రామానికి చెందిన రైతు పల్లా రాంరెడ్డి తనకున్న 8 ఎకరాల్లో వరి సాగు చేశాడు. పంట ఏపుగా పెరుగుతున్న తరుణంలో కోతులు గుంపులుగా వచ్చి పంటను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో తట్టుకోలేని రాంరెడ్డి తన పొలం చుట్టూ రక్షణ కోసం అక్రమంగా విద్యుత్ తీగను ఏర్పాటు చేశాడు.శనివారం కోతులు ఆ విద్యుత్ తీగకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి, తీగ తెగి రైతు నడిచే బాట వరకు పడిపోయింది. విద్యుత్ ప్రవహిస్తున్న విషయాన్ని గమనించని రైతు రాంరెడ్డి ప్రమాదవశాత్తు ఆ తీగను తొక్కడంతో అక్కడికక్కడే విద్యుదాఘాతంతో మృతి చెందాడు.దాంతో నల్లెల్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న సీరోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంటల రక్షణ పేరుతో ఇలా ప్రాణాలకు తెగించి అక్రమ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# టీమిండియాకు వజ్రంలాంటోడు దొరికాడు



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ ఆటగాళ్లు అంచనాలకు మించి రాణిస్తూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలో నమన్ బ్యాట్‌తో తన సత్తాను చాటాడు, మూడో టీ20లోనూ తన జోరును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో, టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే యువ ఆటగాళ్ల ప్రదర్శనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోనీ లివ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నమన్ ధీర్, అభిషేక్ శర్మల గురించి ప్రస్తావించారు.నమన్ ధీర్ ప్రదర్శన పట్ల రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. నమన్ ధీర్ రూపంలో భారత్‌కు ఒక అరుదైన వజ్రం దొరికిందని రహానే కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉండే నమన్ ధీర్ మైండ్‌సెట్ తనకు బాగా నచ్చిందని ఆయన అన్నారు. నిజంగా అతడి రూపంలో భారత జట్టుకు ఒక వజ్రం లాంటి ప్లేయర్ దొరికాడని, మునుముందు మ్యాచుల్లో అతడు గొప్ప ఫినిషర్‌గా ఎదుగుతాడని, అంతేకాకుండా మంచి ఆల్‌రౌండర్‌గా తనవంతు టీమిండియాకు కృషి చేస్తాడని రహానే విశ్వాసం వ్యక్తం చేశారు. నమన్ నిలకడైన ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయుక్తమని ఆయన అభిప్రాయ పడ్డారు.అతను అన్న మాటలు గుర్తొచ్చాయి.. అందుకే అంతగా కసిగా చితక్కొట్టా..!ఇక, మూడో టీ20లో మరో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రదర్శన పైన అందరి కళ్ళు ఉన్నాయని రహానే పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని బలంగా భావిస్తోంది. సిరీస్ విజయం కోసం అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాలని రహానే కోరుకున్నారు. అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడని, అయితే ఈ టూర్‌లో ఇంకా అతని నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ రాలేదని రహానే అన్నారు. అభిషేక్ శర్మ ఆరంభంలోనే పరుగులు సాధిస్తే టీమిండియాకు చాలా మంచిదని, అది జట్టుకు బలమైన పునాది వేస్తుందని ఆయన చెప్పారు. సంజు కూడా మంచి టచ్‌లో ఉన్నారని, తొలి టీ20లో ఇప్పటికే కీలక ఇన్నింగ్స్ ఆడాడని రహానే గుర్తుచేశారు. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా 50కి పైగా పరుగులు సాధిస్తే భారత్‌కు తిరుగు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నమన్ ధీర్ నుంచి మరోసారి మంచి నాక్ ఆశిస్తున్నానని రహానే పేర్కొన్నారు.కాగా, వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, సిరీస్‌ను నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ కూడా తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. దీంతో మూడో టీ20 హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది, ఈ మ్యాచ్‌లలో యువ ఆటగాళ్ల ప్రదర్శన కీలకం కానుంది. రహానే వ్యాఖ్యలు యువ ఆటగాళ్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయి.

# ఆన్‌లైన్ మోసాల్లో డబ్బులు కోల్పోయారా..? ప్రతీఒక్కరికీ రూ.25 వేలు




డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారికి ఊరటనిచ్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. 2027 జనవరి 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ తీసుకురానుంది. డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారిని ఆదుకోనుంది. ఇందుకోసం బాధితులకు పరిహారం అందించనుంది. బాధితులు తాము నష్టపోయిన సొమ్ములో 85 శాతం వరకు పరిహారం పొందవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ రూల్స్ వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నిబంధనలు ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటాయి. డిజిటల్ మోసాలకు గురై బ్యాంక్ అకౌంట్లలోని సొమ్మును కోల్పోయినప్పుడు ఫిర్యాదులకు సంబంధించి కస్టమర్ బాధ్యతను నిరూపించా ల్సిన భారాన్ని కూడా బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది.ఎంతవరకు పరిహారం పొందవచ్చు..?సైబర్ నేరాల వల్ల రూ.50 వేలలోపు మోసపోయిన సమయంలో బాధితులకు ఈ పరిహారం అందుతుంది. 85 శాతం వరకు లేదా రూ.25 వేల వరకు.. ఈ రెండింటిల్లో ఏది తక్కువ విలువైతే అంత సొమ్ము పరిహారంగా అందిస్తారు. అయితే జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఇది అందిస్తారు. ప్రతీసారి జరిగే సైబర్ మోసాలకు వర్తింపచేయరు. రికవరీ అయిన మొత్తాన్ని తీసివేసిన తర్వాత మీరు కోల్పోయిన నష్టంలో 85 శాతం లేదా రూ.25 వేలల్లో ఏది తక్కువ మొత్తం అయితే అంత అందుతుంది. ఉదాహరణకు చూస్తే ఒక వ్యక్తి రూ.40 వేలు నష్టపోతే ఎలా లెక్కిస్తారంటే.. 85 శాతం అంటే రూ.34 వేలు అవుతుంది. కానీ ఆర్బీఐ గరిష్ట పరిమితిని రూ.25 వేలు మాత్రమే నిర్ణయించింది. దీంతో రూ.25 వేలు మాత్రమే అందుతాయి. రూ.20 వేలు కోల్పోయిన సమయంలో బ్యాంక్ రూ.10 వేలు రికవరీ చేస్తే.. నికర నష్టం రూ.10 వేలు అవుతుంది. అప్పుడు 85 శాతం చొప్పున అంటే రూ.8,500 పరిహారం అందుతాయి. రూ.50 వేలకు మించి కోల్పోతే ఈ జాబితాలో రావు

నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు..?నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యతను బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది. కస్టమర్ ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ జరపాలి.

అనంతరం రికవరీ చేసిన సొమ్మును సర్దుబాటు చేసిన తర్వాత పరిహారాన్ని లెక్కించి అకౌంట్లో జమ చేయాలి. బ్యాంకులు ఈ పరిహారం చెల్లించినా.. ఆ తర్వాత దీనిని బ్యాంకులు, ఆర్బీఐ పంచుకుంటాయి. అయితే పరిహారం అందుకోవాలంటే మోసం జరిగిన ఐదు రోజుల్లోపు బ్యాంక్‌కు కస్టమర్ ఫిర్యాదు చేసి ఉండాలి. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కి ఫిర్యాదు చేసి ఉండాలి.

## : ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా




టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా

సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు.

# ఫ్లిప్‌కార్ట్‌లో చీర రిటర్న్ చేయబోయి భారీ మోసం.





ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని భారీగా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళకు ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేసిన చీరను తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలనుకున్న ఆమె.. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.99,518 కోల్పోయింది. అసలు ఏం జరిగిందంటే? రూ.674 చీర కొనుగోలు.. రీఫండ్ కోసం ఎదురుచూపులు:ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే మహిళ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.674 విలువైన చీరను కొనుగోలు చేసింది. అయితే ఆ చీర ఆమెకు నచ్చకపోవడంతో తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం రిటర్న్ రిక్వెస్ట్ పెట్టింది. ఏడు రోజులు గడిచినా ఆమె ఖాతాలో రీఫండ్ డబ్బులు జమ కాలేదు. దీంతో ఆర్డర్‌కు సంబంధించిన నంబర్‌కు ఫోన్ చేసి తన డబ్బుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది. ఇదే ఆమెకు పెద్ద సమస్యగా మారింది.స్క్రీన్ షేర్ చేయించుకుని.. ఖాతా ఖాళీ!రీఫండ్ ఇప్పిస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. డబ్బులు తిరిగి రావాలంటే మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయాలని, ఫోన్‌కు వచ్చిన గిఫ్ట్ కార్డు కూపన్‌ను ఓపెన్ చేయాలని సూచించారు. వారి మాటలు నమ్మిన ఆకాంక్ష అలా చేయడంతో నేరగాళ్లు ఆమె మొబైల్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆమె బ్యాంకు ఖాతా నుంచి విడతల్లో డబ్బులు మాయమయ్యాయి. మొదటిసారి రూ.10,000, రెండోసారి రూ.10,000, మూడోసారి రూ.19,999, నాలుగోసారి రూ.55,000, ఐదోసారి రూ.4,495 చొప్పున డబ్బులు కట్ అయ్యాయి.మొత్తంగా రూ.99,518 ఆమె ఖాతా నుంచి మాయమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలిసిన వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది. పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలుసుకున్న వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది.

# 8 బంతుల్లో 4 పరుగులు.. ఆ ట్రిక్ మిస్ అయిందిగా..,?



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20లో టీమిండియా విజయం సాధించినా.. యువ సంచ లనం వైభవ్ సూర్యవంశీకి మాత్రం బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశం దక్కలేదు. కేవలం 8 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 4 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వైభవ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. కొత్త పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతడిలో కొంత ఆందోళన కనిపించిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.వైభవ్ వరుసగా 8 బంతులు ఎదుర్కొన్నా షాట్లలో సరైన టైమింగ్ కనిపించలేదని అశ్విన్ పేర్కొ న్నాడు. అలాంటి సమయంలో ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలనే ఆలోచనకు బదులుగా స్ట్రైక్ రొటేట్ చేయాలని వైభవ్‌కు సూచించాల్సిందని తెలిపాడు.ఎక్కువమంది చదివినది: ×చీన జం ప్ఫీ: కివీస్‌తో వన్డే సిరీస్.. బుల్లెట్ షాట్లతో కోహ్లీ లోడింగ్.. రోకో జోడీ బయల్దేరేది ఎప్పుడంటే?"వైభవ్ ప్రశాంతంగా కనిపించలేదు. అతడికి స్ట్రైక్ రొటేట్ చేయమని చెప్పాల్సింది. ఆ ట్రిక్ మిస్ అయింది" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు.యువ ఆటగాడికి ఇదొక విలువైన పాఠం..వైభవ్‌కు ఈ ఇన్నింగ్స్ ఒక మంచి పాఠంగా ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. విదేశీ పర్యటనల్లో పరిస్థితులను అర్థం చేసుకోవడం యువ బ్యాటర్‌కు అంత సులభం కాదని చెప్పాడు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు జింబాబ్వే టూర్‌లో కూడా వైభవ్ సీనియర్ టీమిండియాతో అనుభవం సంపాదిస్తున్నాడని గుర్తు చేశాడు. ఇలాంటి ప్రతి మ్యాచ్ అతడి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు.వైభవ్‌పై తొందర అవసరం లేదు..వైభవ్‌ను వెంటనే ప్రతీ మ్యాచ్‌లో ఆడించాలనే ఒత్తిడి టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఉండకూడదని అశ్విన్ స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ (ఖుఅయబ ఖుఎంశీఅ), అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు జట్టుకు మంచి ఫలితాలు అందిస్తున్నప్పుడు వారి స్థానాలపై చర్చ అవసరం లేదని చెప్పాడు.సంజూ, అభిషేక్ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో కీలక భాగస్వాములని అశ్విన్ గుర్తు చేశాడు. వైభవ్‌కు తన అవకాశాలు తప్పకుండా వస్తాయని.. అతడిపై భారీ అంచనాలు పెట్టి వెంటనే ఒత్తిడిలోకి నెట్టకూడదని సూచించాడు.'చిన్న పాఠాలు మిస్ కావొద్దు'..వైభవ్‌ను భవిష్యత్తులో గొప్ప ఆటగాడిగా ఎదిగే ప్రతిభ ఉన్న క్రికెటర్‌గా అశ్విన్ అభివర్ణించాడు.

# మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..




నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.

మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?

మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు

చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తుంది. అయితే మీరు పోస్ట్ ఆఫీస్‌లో కేవీపీ సర్టిఫికేట్ తీసుకున్న రోజున ఏ వడ్డీ రేటు అమల్లో ఉందో మెచ్యూరిటీ ముగిసే వరకు అదే వడ్డీ రేటుతో మీ డబ్బులు రెట్టింపు కావడం జరుగుతుంది. మధ్యలో ప్రభుత్వ వడ్డీ రేట్లలో మార్పులు వచ్చినా మీ పాత డిపాజిట్లపై ఎలాంటి ప్రభావం ఉండదు. అయితే ఈ పథకం ద్వారా వచ్చే రాబడికి ఎలాంటి ప్రత్యేక పన్ను మినహాయింపులు ఉండవు. మెచ్యూరిటీ సమయంలో లభించే వడ్డీపై వర్తించే నిబంధనల ప్రకారం పన్ను పడుతుందని గుర్తుంచుకోవాలి.




## 3 వేల మంది న్యాయ సలహాదారులా.. స్వచ్ఛంద ఉద్యమం చేపట్టనున్న ధనుష్

తమిళనాడు రాజకీయాల గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ఇటీవలే సొంతంగా పార్టీ ప్రారంభించి అఖండమైన మేజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు విజయ్ దళపతి. ఇప్పుడు ఆయన దారిలో మరో హీరో ధనుష్ సైతం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం తమిళనాడు సినీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ నెట్టింట మాత్రం రోజుకో వార్త హల్చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో న్యూస్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ అభిమాన సంఘాన్ని స్వచ్ఛంద సంస్థగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది న్యాయసలహాదారులను నియమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆన స్వచ్ఛంద సంస్థ 234 నియోజకవర్గాల కోసం ఏసీ సౌకర్యాలతో కూడిన ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రచారం జరుగుతుంది.అభిమాన సంఘం ఒక స్వచ్ఛంద సంస్థగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, రాజకీయ మార్గంలో భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ న్యాయ సలహాదారులను నియమించనున్నట్లు సమాచారం. మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ వీరిని నియమిస్తే, ప్రతి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో న్యాయ సలహాదారులు అందుబాటులో ఉంటారని అంటున్నారు. భవిష్యత్తులో ధనుష్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకులపై ఉన్న కేసులను పరిష్కరించడంలో, నిరసనల సమయంలో తలెత్తే చట్టపరమైన సమస్యలలో, స్థానిక సమస్యలలో వారు సహాయపడవచ్చని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల, ధనుష్ స్వచ్ఛంద సంస్థ వరుసగా అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, అక్టోబర్ 15, 2026న, ఫ్యాన్ క్లబ్‌ను స్వచ్ఛంద సంస్థగా మార్చి, ఒక జెండా , లోగోను ఆవిష్కరించారు.ని తర్వాత, అక్టోబర్ 18, 2026న జరిగిన మహిళా బృంద నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న 3,000 మందికి పైగా మహిళా నిర్వాహకులకు ఒక్కొక్కరికి 20 గ్రాముల వెండి దీపాన్ని బహూకరించారు. దీని తర్వాత, జనవరి 2027 నుండి మొత్తం 234 నియోజకవర్గాలలో 10వ, ప్లస్ 2 విద్యార్థుల కోసం ఏసీ సౌకర్యాలతో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా, ఆయన ఢిల్లీలోని ప్రముఖులను కలిశారని, కొత్త పార్టీకి పేరు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిలో ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ముందు, తన అభిమాన సంఘాలను 'విజయ్ మక్కల్ ఉద్యమం'గా మార్చి ప్రతి జిల్లాలో సంక్షేమ సహాయం అందించారు. ఆ తర్వాత, ఆయన పార్టీని ప్రారంభించి, తాను పోటీ చేసిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ధనుష్ కూడా అభిమాన సంఘాన్ని ఒక ఉద్యమంగా మార్చడం, నియోజకవర్గాల వారీగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, ప్రజా సంక్షేమ పనుల్లో నిమగ్నమవడం వంటి అదే మార్గాన్ని అనుసరించడం ప్రారంభించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు స్పందించలేదు.



## 11 సినిమాలతో మొదలై.. స్పెషల్ సాంగ్స్‌తో సెన్సేషన్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకునే హీరోయిన్లు కొందరైతే.. గ్లామర్‌తో పాటు స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకునే భామలు మరికొందరు. ముఖ్యంగా ఒకప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్షకులకు మరింత దగ్గరైన నటీమణులు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా ఒకరు. సినిమాల కంటే ప్రత్యేక పాటలు, గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియా పోస్టులతో ఎక్కువగా వైరల్ అవుతుంది. ఊర్వశి రౌటేలా పేరు వినగానే చాలామందికి గుర్తొచ్చేది ఆమె గ్లామరస్ లుక్స్. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ, అందాల పోటీల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న సమయంలోనే ప్రత్యేక పాటల్లో కనిపించడం ప్రారంభించింది. హసీనో కా దీవానా, బాస్ పార్టీ, వైల్డ్ సాలా, కల్ట్ మామా వంటి పాటల్లో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సౌత్ ఇండియన్ సినిమాల్లో చేసిన స్పెషల్ అపియరెన్స్‌లు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు కూడా ఊర్వశి సుపరిచితమే. వాల్తేరు వీరయ్య సినిమాలో బాస్ పార్టీ పాటతో పాటు ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో ప్రత్యేక పాటలు, పాత్రల్లో కనిపించింది. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలోనూ కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఊర్వశి కెరీర్‌ను గమనిస్తే ఆమె కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం కాలేదని తెలుస్తుంది.





## రామ్ చరణ్, సుకుమార్ సినిమా ముహూర్తం ఫిక్స్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సక్సెస్ ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ '=జ 17' (వర్కింగ్ టైటిల్). ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో ఆసక్తి తారాస్థాయికి చేరింది. అంతేకాదు కొన్ని రోజులుగా ఈ మూవీకి సంబంధించి ఎన్నో విషయాలు అటు ఫిల్మ్ వర్గాల్లో, ఇటు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. మరుసటి రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు టాక్.కాగా, సినిమా పూజా కార్యక్రమానికి కొన్ని గంటల ముందు దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతూ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. "సుక్కు భార్యగా ఈ ప్రాజెక్ట్ విషయంలో నేను ఎంతగానో గర్వపడుతున్నాను. ఆయన ఈ స్క్రిప్ట్ కోసం పడ్డ కష్టం, వెచ్చించిన సమయం నాకు తెలుసు. అందరికీ ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం చాలా ప్రత్యేకమైన విషయం. ఈ ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలనుకుంటున్నాను" అంటూ తబిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. అంతేకాకుండా రామ్ చరణ్, సుకుమార్‌లకు ఎలివేషన్ ఇస్తూ ఆమె షేర్ చేసిన వీడియోకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ యాడ్ చేయడం విశేషం.ఈ సినిమాకు సంబంధించి టెక్నీషియన్ల విషయంలోనూ ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ సినిమాలన్నింటికీ దేవిశ్రీ ప్రసాద్ (ణవజఱఅ ూతీఱఅ్ూతీఖ్యఱఅ) సంగీతం అందించగా.. ఈ చిత్రానికి మాత్రం ఆయన స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాధ్యతలు చేపట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్



## ఆమె అందమే వేరయా.. వయసు పెరుగుతున్న చెక్కు చెదరని సౌందర్యం..

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్‌స్టార్'గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల తార నయనతార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దశాబ్దాలుగా టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ స్టార్ హీరోల సరసన నటిస్తూ తన హవా కొనసాగిస్తున్నారు. కేవలం సినిమాల పరంగానే కాకుండా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నయన్.. తన లేటెస్ట్ ఫొటోషూట్స్, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటూ అభిమానులకు దగ్గరగా ఉంటారు.తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు. కేవలం సౌత్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంతో హిందీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ సృష్టించారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు.

## భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవివిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం దక్కిందని రాజీవ్ వివరించారు. అవకాశాలు కోల్పోయినప్పుడు తాను బాధపడనని, విధిని బలంగా నమ్ముతానని, రాసిపెట్టి ఉంటే తప్పకుండా వస్తుందని రాజీవ్ చెప్పుకొచ్చారు.రాజీవ్ తన కెరీర్‌లో అత్యంత సంతృప్తినిచ్చిన పాత్రలలో విక్రమార్కుడు సినిమాలోని ఇన్స్‌పెక్టర్ పాత్రను ప్రస్తావించారు. రవితేజ పడిపోయిన తర్వాత పైకి లేచినప్పుడు, "ఇంకెవరైనా మిగిలారా?" అని అడిగినప్పుడు, రాజీవ్ కనకాల కేవలం తన ముఖ కవళికలతో "నో సార్" అన్నట్లుగా నటించిన తీరును గుర్తు చేసుకున్నారు.

Editor pastham Saidulu,R.R. GRAPHICS, H.No. 1-8-747/11/45, Street No. 27, Near Sundaraiah Park, Nallakunta, Hyderabad